ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

112835

ఆంధ్రభూమి చందారేటు

| | స్థానిక ఏజెంటు ద్వారా | పోస్టు ద్వారా | విమానం ద్వారా |
|---|---|---|---|
| ఒక నెలకు | 5-00 | 5-65 | 6-40 |
| మూడు నెలలకు | 14-88 | 16-90 | 19-00 |
| అర్ధ సంవత్సరానికి | 29-76 | 33-75 | 38-00 |
| సంవత్సరానికి | 59-52 | 67-00 | 75-50 |

వివరాలకు :— సర్క్యులేషన్ మేనేజర్

"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

| | | |
|---|---|---|
| క్యాబినెట్ | 240 సెం మీ x 180 సెం మీ 12 నెలలకు | 4-00 |
| కంటాక్ట్ | 250 సెం మీ 12 నెలలకు | 2-00 |
| కంటెంపరరీ టెండర్లు కోరే నోటీసులు | | 5-00 |
| కంటెంపరరీ అధ్యక్షుడి వ్యాసాలు సెం మీ | | రు. 4-00 |
| పైనల్స్ క్యాబినెట్ | | రు. 30/- |
| కంటాక్ట్ 120 పైనల్స్ 12 నెలలు | | రు. 25/- |

(సరిపాటి 10% అదనం)

వివరాలకు : అడ్వర్టైజ్‌మెంటు మేనేజర్

సంపుటి: 13 సంచిక 114 • సికిందరాబాద్ 14—2—1973 బుధవారం • 6 పేజీలు : 16 పైసలు

(Inclusive of Excise Duty)

# ఆంధ్ర ప్రదేశ్‌ను విభజించ రాదన్నదే ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానం

## గొలుసు పరిణామాలకు దారితీసే చర్య తీసుకోరాదని ఘోషన

### గవర్నర్‌తో నూకల చర్చలు

హైదరాబాదు, ఫిబ్రవరి 13 (యు ఎన్ ఐ)

రాష్ట్రంలోని రాజకీయ శాంతి భద్రతల పరిస్థితిపై మాజీమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు రాష్ట్ర గవర్నరును కలుసుకొని చర్చించారు

పదోన్నతులు పరిమితులు చేయిదాటి పోతుండడానికి శ్రీ రెడ్డి గవర్నర్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలుస్తున్నది

రాష్ట్రపరిస్థితిని గురించి కేంద్రానికి సరియైన అవగాహన కలిగేందుకు వీలుగా ప్రస్తుత పరిస్థితిని కేంద్రానికి వివరించ వలసిందని గవర్నర్‌తో గంటసేపు జరిపిన చర్చలను శ్రీ రామచంద్రారెడ్డి కోరినట్టు తెలుస్తున్నది.

### 16 నుండి కోర్టుల బహిష్కరణకు అడ్వొకేట్ల నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్రవరి 13

ఈ నెల 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు కోర్టులను బహిష్కరించాలని తెలంగాణా న్యాయవాదుల కార్యాచరణ సంఘం అత్యవసర సమావేశంలో నేడు నిర్ణయించారు

తెలంగాణాలోని అన్ని పట్టణాలలోను న్యాయవాదులు యీ కోర్టుల బహిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.

### పేర్పాటువాదుల అభిప్రాయాలను సానుభూతితో పరిశీలించి పరిష్కరించడానికి సంసిద్ధత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (యు ఎన్.ఐ)

ఆంధ్రప్రదేశ్‌ను విభజించరాదన్నదే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ విధాన దేశంలో రాగల గొలుసుపరిణామాల దృష్ట్యాను, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలోఉంచుకొని కేంద్రప్రభుత్వ యీ విధంగా ఆలోచిస్తున్నది.

వచ్చే దశాబ్ద కాలంవరకు దేశఆర్థిక సాంఘిక పురోభివృద్ధిని కుంటువరచడం వంటి తీవ్ర పరిణామాలకు దారితీసే ఎట్టి నిర్ణయాన్ని తొందరపాటుతో గైకొనరాదని ప్రభుత్వం భావిస్తున్నదని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు ఆందోళన ప్రారంభించాలని ఇటీవల జనసంఘ్ నిర్ణయించడం ఉత్తర ప్రదేశ్‌ను విభజించాలని భారతీయ క్రాంతిదళ్ నాయకులు శ్రీ చరణ్ సింగ్ ప్రకటించడంతో ఆంధ్ర ప్రదేశ్ విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వవైఖరి కొంత జటిలమైనదని యీ వర్గాలంటున్నారు.

అయితే ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధీ ఇతర కేంద్రమంత్రులు కూడా సమస్య ఢిల్లీలోఉన్న పెద్దాకు ఆంధ్ర నాయకులు అలి పాయాలను బాధాకరమానుభూతితో విని పరిశీలించి, సమస్యను పరిష్కరించాలని ఎంతో ఆతృత చెందుతున్నారు

పేర్పాటు కాంగ్రెస్ నాయకులు శ్రీ బనిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు, మూరిరాజు నేడు శ్రీమతిఇందిరాగాంధీనికలుసుకొని 20 నిముషాలసేపు చర్చలుజరిపారు చర్చలు రేపుకొనసాగుతాయి సమస్యనుగూర్చి సవివరంగా చర్చించడానికై యీ నాయకులను విడివిడిగా శ్రీమతి గాంధీ కలుసుకోవచ్చు నని తెలుస్తున్నది

ఈ ముగురు నాయకులు నేడు పార్టీ అధ్యక్షులు శ్రీ శంకరదయాళ్ శర్మతో చర్చలు జరుపవలసిఉన్నదికాని, యీ చర్చలను రేపటికి వాయిదావేసారు

రేపు హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్ళాలనుకుంటున్న యీ ముగురు నాయకులు తమ ప్రయాణాన్ని గురువారానికి వాయిదా వేసుకున్నారు

శ్రీమతిఇందిరాగాంధీతోను, ఇతర కేంద్ర నాయకులతోను చర్చలకై శ్రీ బి వి సుబ్బారెడ్డి ఢిల్లీ వచ్చారే లేదీ ఇంకాఖరారుగా తెలియడం లేదు అయితే నాయకులు కనుక ఢిల్లీలో జరుపుతున్న చర్చల పరిణామాలను శ్రీ సుబ్బారెడ్డి గమనిస్తూ ఉండి ఉండవచ్చునని అనుకొంటున్నారు

ఆంధ్రవాసులు శాంతిపరులనికై హైదరాబాద్‌ను స్వేచ్ఛావిహారం చేయాలని కొన్నివర్గాలవారు కేంద్రానికి సూచించారు

ఏ సూచననైనా జాగ్రత్తగా పరిశీలించాలని. తెలంగాణాలోరాగల అనంతర పరిణామాలను దృష్టిలో ఉంచుకోవాలని కేంద్రం భావిస్తున్నది

మాజీముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు ఆయన సహచరులు శ్రీ అంజయ్య, నరసారెడ్డి ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు

ప్రధానితో చర్చలకు ముందు ముగురు ఆంధ్ర నాయకులు శ్రీ చంద్రజిత్ యాదవ్‌ను కలుసుకున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డితో వారు గతరాత్రి సంప్రతింపులు జరిపారు.

డాక్టర్ సి హెచ్ దేవానందరావు శ్రీ కొండా లక్ష్మణ్. తెలంగాణా పౌరసమితి సంఘం అధ్యక్షులు శ్రీ రాజమల్లు. విడివిడిగా నేడు ప్రధానిని కలుసుకొని చర్చలు జరిపారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి నేడు శ్రీ శంకరదయాళ్‌శర్మను కలుసుకొన్నారు

## అవిద్యావంతుని విద్యాసేవ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13 (యు ఎన్ ఐ)

తదుపు సంధ్యలు సరిగా లేకున్నా, రెండు పాఠశాలలు, ఒక కళాశాల స్థాపించి ఇపుడు ఒక విశ్వవిద్యాలయాన్నే నెలకొల్పాలని యత్నిస్తున్న 76 సంవత్సరాల వయస్సుగల ఒక రిటైర్డు పోస్టుమాన్‌గాత విన్న ఇక్కడ తెలియవచ్చింది

విద్యాలయాల స్థాపనకై ఇంతగా పరితపించే ఈ వృద్ధునిపేరు శ్రీ నందకిశోర్ సింగ్ ఆయనను అందరూ ప్రేమతో "జైరామ్‌జీ"అని పిలుస్తారు శ్రీ సింగ్‌కు చిన్నతనాన పాఠశాలలో విద్యనభ్యసించేందుకు అవకాశాలు లభించలేదు దీని ప్రభావం ఆయన జీవితంమీద బాలవడింది చదువులేని కారణంగా ఆయనకు ఉద్యోగం ఏదీ లభించలేదు చివరకు ఆయనసైన్యంలో చేరారు అక్కడ ప్రాథమిక విద్య నభ్యసించారు

సైన్యంనుండి విడుదలై 1926 లో ఆయన బొంబాయి శివార్లలోని ఘటకోపార్‌లో పోస్టుమాన్‌గా పనిచేయడం ప్రారంభించారు

పోస్టుమాన్‌గా పనిచేసూనే ఆయన 1938 లో ఘటకోపార్‌లోని దేశాయ్ వాడిలో ఒక ప్రాథమిక పాఠశాల నిర్వహణను చేపట్టారు అరంభ దశలో ప్రాథమిక పాఠశాలగా ప్రారంభమైన ఈవిద్యాలయం తరువాత హైస్కూలుగా రూపొందింది

1948 లో సర్వీసు నుండి రిటైరైన తరువాత ఘటకోపార్‌లో ఒక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను నెలకొల్పాలని శ్రీ సింగ్ నిర్ణయించారు 1968 లో ఆయన ఆశయం నెరవేరింది.

ఈ రెండు విద్యా సంస్థలను సరైన రీతిలో నడవగల్గిన అనంతరం 1964లో ఆయన ఉత్తర ప్రదేశ్ రూర్కు ప్రాంతంలోని తన స్వగ్రామంలో ఒక హయ్యర్ సెకండరీ పాఠశాల ప్రారంభించారు దీనిని పాలిటెక్నిక్ లేక టెక్నికల్ కళాశాలగా రూపొందించాలని ఆయన ప్రస్తుతం యత్నాలు సాగిస్తున్నారు

ఒకప్పుడు అవిద్యావంతుడు నిరుద్యోగి అయిన వ్యక్తి ఆ తరువాత నెలకొల్పిన ఈ మూడు విద్యా సంస్థలలో సుమారు 4 వేల మందివిద్య నభ్యసిస్తున్నారు

ఉన్నతాశయాలు, కలిగి బాధిసాధనకు జవిరళ కృషి సాగించే శ్రీ నందకిశోర్ సింగ్ ప్రస్తుతం ఒక విశ్వవిద్యాలయ స్థాపనకు నిర్విరామ కృషి సాగిస్తున్నారు.

## డాలర్ మారకపు రేటు 10 శాతం తగ్గింపు

వాషింగ్టన్, ఫిబ్రవరి 13 [ఎ.పి] అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థలో సంక్షోభాన్ని పరిష్కరించేయత్నంలో డాలరు మారకపు రేటు అమెరికా నిన్న రాత్రి 10 శాతం మేరకు తగ్గించింది.

గత సంవత్సర కాలంలో డాలర్ విలువ తగ్గించడానికిది రెండవ పర్యాయం యూరప్ దేశాల విదేశీ మారకపు మార్కెట్లలో చెలరేగిన సంక్షోభాన్ని ఈ చర్య అంతమొందించగలదనే ఆశాభావాన్ని అమెరికా ఆర్థిక మంత్రి వ్యక్తం చేశారు

డాలర్‌తో జపాన్ కరెన్సీ మారకపు రేటు నిర్ణయాన్ని రద్దుచేసి మార్కెట్ శక్తులకు వదిలివేశారు

ఔన్సు 38 డాలర్లుగా ఉన్న బంగారం రేటును 42-22డాలర్లకు పెంచడంద్వారా అమెరికా కరెన్సీమారకపు రేటును అమలు జరుపుతారు

మారకపు విలువతగ్గింపువల్ల అమెరికాకు దిగుమతుల విలువ పెరగగలదనీ విదేశాలకు ఎగుమతి అయ్యేవస్తువుల ధరలు తగ్గ[illegible] నొకర్యం చేకూరగలదనీ అమెరికాలోని కార్మికులు వ్యాపారస్తులు వినియోగదారులకు ప్రయోజనం కలగ గలదనీ ఆయన వివరించారు

### పెక్కుదేశాలలో కరెన్సీ మార్కెట్ల మూసివేత

జపాన్, బ్రిటన్ ఇటలీ, స్విడన్, స్పెయిన్, డెన్మార్క్ బెల్జియం దేశాలలో విదేశీ ద్రవ్యమార్కెట్లను నేడు కూడా మూసివేశారు

### నిక్సన్ వ్యాఖ్య

వాషింగ్టన్ ఫిబ్రవరి 13 (ఎ ఎఫ్ పి)

అమెరికా ఆర్థికసమస్యలకు డాలర్ విలువ తగ్గింపు తాత్కాలిక పరిష్కారం మాత్రమేనని అధిక వాణిజ్య లోటుతో దీర్ఘకాలిక చర్యలను త్వరలోనే కాంగ్రెసు సమీపించేయగలమని ప్రెసిడెంట్ నిక్సన్ నేడిక్కడ అన్నారు

### లావోస్ పోరాటవిరమణ ఒప్పందంపై ఈవారంలో సంతకాలు

వియన్ టైన్, ఫిబ్రవరి 13 (రాయిటర్)

లావోస్ పోరాట విరమణ ఒప్పందంపై యీ వారంలో సంతకాలు జరుగగలవని లావోస్ ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ చెప్పారు.

### ఉత్తరవియత్నామ్‌లో కిసింజర్ చర్చలు

హాంగ్‌కాంగ్ ఫిబ్రవరి 13

అమెరికా అధ్యక్షునిసలహాదారు హెన్రీ కిసింజర్ ఉత్తర వియత్నామ్ ప్రతినిధులతో హనోయ్‌లో చర్చలు జరిపిన అనంతరం ఇక్కడికి వచ్చారు

### డాలర్ విలువ తగ్గింపు అనంతర పరిస్థితిపై ప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13 (యు ఎన్ ఐ)

విదేశ ద్రవ్యమారక మార్కెట్‌లో నేడు డాలర్ వ్యాపారం సంభవించిపోయింది డాలర్ విలువ తగ్గిపోయినందువల్ల పరిణామం ప్రభుత్వం పరిశీలిస్తున్న దృష్ట్యా ఎక్స్ ఛేంజ్ మార్కెట్‌లో లావాదేవీలు నడుపలేదు

అంతర్జాతీయ ద్రవ్య సంక్షోభం కారణంగా బయటి వ్యాపారాన్ని కరెన్సీ వ్యాపారాన్ని నిన్న ఈరోజు రిజర్వ్ బ్యాంకు అధ్యక్షుడు ఇందిరా సస్పెండ్ చేసేందుకు సెంట్రల్ బ్యాంకులు వాయిదా వ్యాపారం కూడా నేడు సాగలేదు

డాలరు విలువపడిపోవడంవల్ల పడే ప్రభావం గురించి వ్యాఖ్యానించడానికి అధికారవర్గాలు నిరాకరించాయి

పౌండు స్టెర్లింగ్‌కు రూపాయికి గల సంబంధం అలాగే ఉండాలా లేక దానిలో మార్పు ఉంటుందా అనే దానిపై డాలర్ విలువతగిన ప్రభావం రూపాయి మారకంపై ఉంటుందని పారిశ్రామిక వర్తకాలలోని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అయితే పౌండుడాలర్ విలువసంబంధంపై ఇది ఆధారపడి ఉంటుంది

### ఈ. వి. పద్మనాభం నిరాహారదీక్ష విరమణ

హైదరాబాద్ ఫిబ్రవరి 13

తెలంగాణా ప్రజాసమితి కార్యదర్శి శ్రీ ఇ వి పద్మనాభం వారంరోజులుగా జరుపుతున్న నిరాహారదీక్షను నేడు విరమించారు.

## 19లోగా కాంగ్రెస్‌కు ఏడుగురు తెలంగాణా ఎమ్.పి.ల రాజీనామా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 13

ఏడుగురు తెలంగాణా పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు తమరాజీనామాలను ఈనెల 19వ తేదీన లోక్‌సభ సమావేశాలకు ముందుగా పార్టీ అధ్యక్షునికి సమర్పిస్తారు.

అయితే ఈ రాజీనామాలు ఆమోదించే వరకు వీరు లోక్‌సభలో కాంగ్రెస్ పక్షంలోనే కూర్చుంటారని కాంగ్రెస్ ఫోరమ్ కార్యవర్గ సమావేశానంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫోరమ్‌అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు

మరి కాంగ్రెస్ శాసనసభ్యులు తమ పార్టీకి ఎప్పుడు రాజీనామా చేసారని ప్రశ్నించగా అది పరిస్థితుల ప్రాబల్యంపై ఆధారపడి ఉంటుందనీ ఏమైనప్పటికీ తాము కాంగ్రెసువాదులుగానే ప్రత్యేక తెలంగాణను స్థాపించదలచుకున్నామనీ శ్రీ చెన్నారెడ్డి సమాధానం చెప్పారు

రాష్ట్రవిభజన ఒక్కటే ప్రస్తుత పరిస్థితిలో ఏకైక పరిష్కారమన్న కాంగ్రెస్ ఫోరమ్ తీర్మానాన్ని కార్యవర్గం పునరుద్ఘాటించింది.

విస్తృత ఆంధ్రప్రదేశ్ ప్రాతిపదికగా జేసే అతుకులబొంత పరిష్కారమేదైనా తెలంగాణా ప్రజల ప్రయోజనాలకు హానికరమనీ ఈ పరిస్థితిలో ప్రజలు దానిని అంగీకరింపజాలరని కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

### సరీన్ ప్రకటనపై చెన్నారెడ్డి విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 13

కామారెడ్డిలో జరిగిన బహిరంగసభలో శ్రీ చెన్నారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసారనీ, సభ జరగకుండా నిలచిపోయిందని గవర్నర్ సలహాదారు శ్రీ సరీన్ చేసిన ప్రకటనను కాంగ్రెస్ ఫోరమ్ అధ్యక్షుడు శ్రీచెన్నారెడ్డి ఖండించారు

పదుత్వ ఉద్యోగిగా శ్రీ సరీన్ సమీక్షకావాది కావచ్చుననీ, అయినంతమాత్రాన మంత్రులపాయికి దిగజారిపోకూడదనీ, ఏదోవిధంగా బురద చిల్లించడం తనకూడాతనవనుననీ శ్రీచెన్నారెడ్డిఅన్నారు సభ చెలాచెదురుకాలేదనీ మూడుగంటల ఉపన్యాసాలు సాగాయని ఆయన అన్నారు

### రాష్ట్ర విభజనను సూచించలేదని శంకరగిరి ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13 (యు ఎన్ ఐ)

ఇటీవల ఆంధ్ర ప్రదేశ్‌లో వర్ధిల్లిన అనంతరం రాష్ట్రవిభజన జరగాలని తాను అభిప్రాయపడినట్టు వచ్చిన వార్తలను పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. శంకరగిరి నేడు తిరస్కరించారు

తాను అక్కడి పరిస్థితి గురించి ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షునికి వివరించానని, విభజన గురించి గాని సమైక్యత గురించి గాని తన అభిప్రాయమేమీ వెల్లడించలేదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

"ఆంధ్ర ప్రదేశ్ భవితవ్యం గురించి నా అభిప్రాయాలపై కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు నా సవం కాదు ఆంధ్ర ప్రదేశ్‌లో విస్తృత పర్యటన అనంతరం అక్కడి పరిస్థితి గురించి ప్రధానికి కాంగ్రెస్‌అధ్యక్షునికి వివరించాను రాష్ట్రాన్ని విభజించాలని గాని సమైక్య రాష్ట్రాన్ని కొనసాగించాలని గాని నేనేమీ చెప్పలేదు" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి రేపటికి మెరుగుపడే సూచన

### కొత్తగూడెం రామగుండం కేంద్రాలలో యూనిట్ల మరమ్మతు త్వరితగతిన పూర్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 13

కొత్తగూడెం, రామగుండం థర్మల్ కేంద్రాలలో యంత్రాలు చెడిపోవడంవల్ల ఏర్పడిన విద్యుత్‌కొరత 15వ తేదీవరకు పూర్తిగా సవరణ అయి విద్యుత్ సరఫరా పూర్తిస్థాయికి అందుకోగలుతుంది

కొత్తగూడెం రామగుండంలోని థర్మల్ యూనిట్లు కొన్ని చెడిపోవడంవల్ల విద్యుత్ ఉత్పత్తి 350 మెగావాట్లనుండి 210 మెగావాట్లకు తగ్గినది రాష్ట్రగవర్నర్ సలహాదారు పాటి సి సరీన్ పత్రికా ప్రతినిధులకు ఈ సమాచారం తెలిపారు చెడిపోయిన యూనిట్ల మరమ్మతు త్వరితగతిన పూర్తి అవుతుందని ఆయన అన్నారు

కొత్తగూడెంలోని రెండవ మూడవ యూనిట్లు బాగు పనిచేస్తున్నాయి మొదటి యూనిట్ జూలై నాటికి పని పూర్తి అయినది. ఈ సాయంత్రం నుండి అది పూర్తి స్థాయికి చేరుకుంటుంది నాలుగవ యూనిట్ మరమ్మతుపనికూడా పూర్తి అయినది రెండురోజులలో అది పూర్తి స్థాయిలో అందుకొనగలదు

రామగుండం కేంద్రంలోని ఎఫ్ డి ఫ్యాన్ మోటారును రిపేరు చేయడం పూర్తి అయినదనీ అది ఈనెల 15నుండి పూర్తి స్థాయిలో అందుకోగలదనీ ఆయన చెప్పారు నిన్నటినుండి పులిచింతల సాగర్ విద్యుత్ ఇబ్బందులు కేంద్రం పనిచేస్తున్నదనీ నేడు నాయంత్రం నరకు విద్యుత్‌ఉత్పత్తి 350 మెగావాట్లకు చేరుకుంటుందని సరీన్ తెలిపారు

వ్యవసాయానికి పరిశ్రమలకు తగినంతగా విద్యుత్ సరఫరా చేయడానికి కృషిచేస్తామనీ రానున్న రెండు మూడు రోజులలో పరిస్థితి మెరుగవుతుందని ఆయన అన్నారు ఆంధ్ర ప్రాంతంలో కొన్ని చోటలలో వ్యవసాయదారులకు నీటిపారుదల నీరును పరుపులను అందించగలుగుతున్నామని సరీన్ తెలిపారు

### వరంగల్ విద్యార్థులు తెరగుల బహిష్కరణ

వరంగల్ ఫిబ్రవరి 13

హనుమకొండలోను వరంగల్‌లోను విద్యార్థులు నేడు తెరగులను బహిష్కరించారు [illegible] విద్యార్థులు [illegible] కోరుతూ [illegible] విద్యార్థులు [illegible] వారు.

## జంటనగరాలలో రిలే నిరాహారదీక్షలు కొనసాగింపు

హైదరాబాద్ ఫిబ్రవరి 13

హైదరాబాద్ సికిందరాబాద్ జంట నగరాలలో ఏర్పరచిన వివిధ శిబిరాలలో ఏడవ రోజు రిలే నిరశన దీక్షలు కొనసాగాయి

తెలంగాణా కాంగ్రెస్‌ఫోరమ్ సికిందరాబాద్ విభాగం ఉపాధ్యక్షుడు నారాయణరావు ఎం. పండేకర్ సికిందరాబాద్ ఆర్ట్స్ సైన్స్ కళాశాల వద్ద మరో నిరశన దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు నితిన్ భట్ నాయకత్వంలో బి సంజీవరావు ఎస్ వాసుదేవ రావు. డి అరుణ్‌దాస్ పి మోహన్‌రావు ఈ శిబిరంలో నిరశన దీక్ష పూనారు

సికిందరాబాద్ మహాత్మాగాంధీ రోడులో ఏర్పరచిన శిబిరంలో ఆర్ కృష్ణయాదవ్ నాయకత్వంలో మధుసూదన్ సయ్యద్ అబ్దుల ఎస్ పల్లెం యాదగిరి అబ్దుర్‌రహీమ్ షేక్ బాబ్ నిరశన దీక్ష పూనారు సుభాష్ విగ్రహంవద్ద సి ఎల్ సత్యనారాయణ నాయకత్వంలో సి ఎం సుదర్శన్. డి ఆర్ రఘు బి ఎస్ యోగేందర్. జి. ఆర్ నరసింగరావు వై సి భాస్కర్ నిరశన దీక్ష పూనారు

మార్కెట్ హైస్కూలుపద్ద జి అమరనాథ్ పి బాలకృష్ణ మార్కెట్ వీధిలో ఎన్ రమేశ్‌బాబు డి వసంత కుమార్ నిరశన దీక్షలో ఉన్నారు

మోండా మార్కెట్ క్రాస్ రోడ్ వద్ద పి బాబూరావు మలోవదుగురు మహబూబ్ కాలేజివద్ద ఆరుగురు విద్యార్థులు హిందీ విద్యాలయవద్ద నలుగురు విద్యార్థులు రిలే నిరశన దీక్ష పూనారు.

అధ్యక్షులు ఎస్ రామ్‌దాస్ ఉపాధ్యక్షులు నారాయణరావు మహేంద్రకర్ ప్రధాన కార్యదర్శి డి వసంతరావు. ఇ మహంతాశ్రీ నిరశన దీక్షా శిబిరాలను సందర్శించి దీక్షలో ఉన్న వారిని అభినందించారు

హైదరాబాద్‌లో గోల్కొండ చౌరాస్తా వద్ద ఎం శ్రీ ప్రసాద్ లో ఒక శిబిరానికి దోమలీగుడాల టబ్బ టకీస్ వద్ద మరో శిబిరానికి నగర కాంగ్రెస్ ఫోరమ్ కార్యదర్శి ఎన్ ఎల్లయ్య పాల్గొంటోత్సవం చేశారు విధాన పరిషత్ సభ్యుడు ఎస్ వెంకటాపురెడ్డి బి కృష్ణ సి స్వామి వి శంకరయ్య బి శ్రీరాములు విజయకుమార్ నేడు నిరశన దీక్షా శిబిరాలను దర్శించారు

రాహత్‌మహల్ టాకీస్‌వద్ద ఏర్పరచిన

(మిగతా 2వ పేజీలో)

## పొగాకు కొనేవారులేక ఆంధ్ర రైతుల ఇక్కట్లు

విజయవాడ ఫిబ్రవరి 13 (యుఎన్ఐ)

అసలు పొగాకు నిలబెట్టకోవడానికే నానా తంటాలూ పడవలసివస్తున్న తరుణంలో ప్రత్యేక రాష్ట్ర ఆందోళనవల్ల వ్యవసాయ అర్థకరంగం సంభవించిపోవడంతో ఆంధ్ర ప్రాంతంలోని పేదరైతు బ్రతుకు మరింత దుర్భరమైంది

వ్యాపారం సంటిటపోవడంలో కష్టపడి పండించిన పొగాకు అమ్ముడుపోక వేలాదిమంది రైతులవద్ద అలాగే పేరుకుపోయి ఉన్నది మామూలుగా ఈ నవంబరు అక్టోబరులో లేదా ఫిబ్రవరి మొదటివారంలోనే వ్యాపారులు పొగాకుకొనడంప్రారంభించేవారు ఈ సంవత్సరంమాత్రం ఇంతవరకూ ఎవరూ ముందుకురాలేదు ఇక ఏమీచేయడానికి తోచక రైతులే తమ పొగాకు స్టోరింగ్ చేసుకున్నారు అతరువాతనా 45రోజులలోగా దానిని కంపెనీలకు చేర్చవలసిఉంటుంది లేనిపక్షంలో రంగుపోయి దరతక్కువపడుతుంది

పొగాకుకొనకపోవడానికి ఆందోళనను వ్యాపారులు సాకుగా చూపిస్తున్నారు ఆందోళన జరగకుండ్లనే ఈరకంగా వెంటనే పొగాకు కొనవలసిందని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నాయకులే వ్యాపారులను కోరవలసివచ్చింది.

అవిధంగా రైతులవద్ద చెరుకుపోయిన పొగాకు సుమారు పదికోట్ల కిలోల వరకు ఉన్నది

ఆందోళనకుపూర్వం ఇరవైరూపాయలు అమ్మిన తువరుబస్తా ఇపుడు బాక్ మార్కెట్‌లో 15 రూపాయలు అమ్ముతున్నది

పనిలేక అటు వ్యవసాయ కార్మికులు ఇటు పారిశ్రామిక కార్మికులూ దుర్భర పరిస్థితిని ఎదుర్కోవలసివచ్చింది

### విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద నిషేధాజ్ఞలు

విజయవాడ ఫిబ్రవరి 13 (పి టి ఐ)

రైల్వేస్టేషన్ డివిజనల్ కార్యాలయాలు రైల్వేకాలనీలుకల పలు ప్రాంతాలలో గస్తీ అర్ధరాత్రి నుండి ఫిబ్రవరి 27వ తేదీ అర్ధరాత్రివరకు నిషేధాజ్ఞలు విధించారు విజయవాడ సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు నిన్న ఉత్తర్వు జేసారు

### వేర్పాటు సమస్యపై కరుణానిధితో పాపిరెడ్డి చర్చలు

పార్లమెంటులో మద్దతుకై అభ్యర్థన

మద్రాస్, ఫిబ్రవరి 13 (పి టి ఐ)

ఆంధ్రసేన గౌరవ సలహాదారు, రాజ్యసభ సభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి నేడు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని కలుసుకొని ఆంధ్ర ప్రాంతంలోని పరిస్థితిని గూర్చి తెలియజేసారు.

ఆంధ్ర సమస్యకు సామరస్య పూర్వకంగా పరిష్కారం కుదరగలదని శ్రీ కరుణానిధి ఆశాభావం వ్యక్తంచేశారు.

పేర్పాటు ఆంధ్ర సమస్యపై పార్లమెంట్‌లో డి ఎం కె మద్దతు ఇవ్వాలనికోరానని శ్రీ పాపిరెడ్డి చెప్పారు.

ఎన్ జి వోలకు సహాయం అర్థించడానికి కూడా తానిక్కడికి వచ్చానని ఆయన చెప్పారు.

## కామారెడ్డిలో చెన్నారెడ్డి సభను భగ్నంచేయ యత్నించిన కొల్లాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 13

తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ అధ్యక్షుడు డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి ప్రసంగిస్తున్న సభలో ఆ గహపేశాలలో హింసా చర్యలకు తలపడిన విద్యార్థులను చెదరగొట్టే నిమిత్తం నిజామాబాద్ జిల్లా కామారెడ్డిలో గత రాత్రి పోలీసులు కాల్పులు జరిపారు

అయితేకాల్పులలోఎవరూగాయపడలేదని నేడు ఇక్కడకు ఆకస్మికంగా అందిన అధికార వర్తమానాన్నిబట్టి తెలిసింది

డాక్టర్ చెన్నారెడ్డి, పార్లమెంటుసభ్యులు శ్రీయుతులు మల్లికార్జున్ ఎమ్ సత్యనారాయణ విధానసభ సభ్యులు శ్రీయుతులు కె. వి. కేశవులు, వై. సత్యనారాయణ, డాక్టర్ చక్రధరరావు ప్రసంగించిన సభలో ఆ గలభా జరిగినదు అధికారులు పంపిన సమాచారం ద్వారా తెలిసింది.

చెన్నారెడ్డి వ్యతిరేక వర్గానికి చెందిన కొంత మంది విద్యార్థులు చెన్నారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు గలభా చేసి సభను భగ్నం చేసారు టొమాటోలు. చెప్పులు. పగిలిపోయిన కోడిగుడ్లు మొదలైనవాటిని వేదికపైకి విసిరి చివరకు షామియానా ఊడబెరికారు.

పరిస్థితిని అదుపులో పెట్టడానికి పోలీసులు శక్యం చేసుకోగా విద్యార్థులు రెచ్చిపోయి రాళ్ళురువ్వారని, దానితో ఒక సబ్‌ఇన్‌స్పెక్టరితోసహా ఇద్దరు పోలీస్ ఉద్యోగులు గాయపడ్డారనీ ఆ సమాచారాన్నిబట్టి తెలిసింది

లాఠీచార్జివల్ల వయోజనులెకపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు అయితే ఎవరూ గాయపడలేదు

గత వారంలోనే మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తిలోకూడా చెన్నారెడ్డి సభనుకొందరు విద్యార్థులు యువకులు భగ్నం చేసిన విషయం పాఠకులకు విదితమే

కామారెడ్డి సభగురించి ఆంధ్రభూమి విలేకరి ఈ కింది విధంగాతెలుపుతున్నారు

ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి నిన్న సాయంత్రం కామారెడ్డి వచ్చినప్పుడు నిజామాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు రాజిరెడ్డి పత్రికలు [illegible]

(మిగతా 2వ పేజీలో)

## పంచాంగం

బుధవారం - ఫిబ్రవరి 14

స్వస్తిశ్రీ శోభకృత్ సంవత్సర మాఘ శుక్ల ద్వాదశి రాత్రి గం॥ 9-34 నిం॥ వరకు తదుపరి త్రయోదశి ఆర్ద్ర ఉదయం గం॥ 10-58 నిం॥ వరకు తర్వాత పునర్వసు వర్జ్యం రాత్రి గం॥ 10-00 నిం॥నుండి గం॥ 11-36 నిం॥ వరకు.

తిథి మంత్రయోగ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారముల పారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్త్రీకృత్యలేవనకూ కీరాంగన సంబంధ విషయములకూ, గృహప్రవేశ యందు మాత్రము శుభము కాదు

మధ్యాహ్న పాయం సమయముల వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత నాటక కళనటి తరంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్త్రీకృత్యలేవనకూ బహిరంగ సభలకూ శుభము కాదు

వ్యాపారరంగం:- వెండిబంగారములు స్థిరులు షేర్లు ధర తగ్గును నూనెలు, నూనెగింజలు, ప్రతి, జనవార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, 14 ఫిబ్రవరి 1973

## ఎంతకాలమీ అవివేకం?

హింసాత్మక చర్యలను, దౌర్జన్యకాండను నిలుపుచేయించి సంప్రదింపులద్వారా సమస్యకు పరిష్కారం సాధించాలని ఆంధ్రప్రాంతం కాంగ్రెస్ నాయకులకు అధిష్ఠానవర్గంవారు పదేపదే హితవు చెబుతున్నారు. వత్తిరాట్నం కిరకిరవలె ఎప్పుడు అయినా అదొక్కటే నీతి. హింస దౌర్జన్యం అవి హేయమైన సంఘ వ్యతిరేక చర్యలేగాని ఇంతకూ ఆంధ్రప్రాంతంలో ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న దెవరు? ఎవరో సరిగా తెలియడం లేదుకాని కాంగ్రెస్ నాయకులు మాత్రంకాదు. అంతవరకు ఖాయం. వారి అధీనంలో లేని ఉద్యమాన్ని, దౌర్జన్య చర్యలనీ వాళ్ళు అదుపులోకి ఎలా తీసుకురాగలరు?- అది వాళ్ళతరంకాని పని. వేర్పాటువాదులేమో ప్రజల చెప్పుచేతలలో ఉంటూ వాళ్ళ ఆజ్ఞలు శిరసావహిస్తున్నారు. సమైక్యవాదులేమో సంక్షోభానికి దూరంగా ఇటు హైదరాబాదులోనో అటు ఢిల్లీలోనో సుఖంగా కాలక్షేపంచేస్తున్నారు. ఉద్యమం పోనీ కాంగ్రెసేతర ప్రతిపక్షాల చేతులలోనైనా ఉందా? శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, శ్రీ గొతులచ్చన్నగారు ఉద్యమం కొనసాగాలన్నంత వరకు వాళ్ళ మాట ప్రజలు వింటారు. అంతకు మించి ఉద్యమాన్ని అదుపాజ్ఞలలో పెట్టి నడపగలిగిన శక్తి స్తోమతలు వారికి ఏనాడు లేవు కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఆందోళనకారుల సర్వాధికారిగా చలామణిఅవుతున్న శ్రీ బి. వి. నుబ్బారెడ్డికి కూడా రంగంలో ఉండి ఉద్యమం నడుపుతున్న వారిపై పట్టు నడలుతున్న సూచనలున్నాయి. ఇంతకు ఆందోళనను రంగంలో ఉండినడుపుతున్న దెవరు? విద్యార్థులా? అవును. చాలావరకు వాళ్ళే వాన్ గెజిటెడ్ ప్రభుత్వోద్యోగులూ పరిపాలనా యంత్రాన్ని స్తంభింప జేయడం వరకు కారు సాధించారు. అంతకుమించి రంగంలోకి దిగి ఫిష్ పేట్లను తొలగించడం, టెలిగ్రాఫ్ టెలిఫోన్ స్తంభాలను కూలగొట్టడం వంటి పనులు చేయడానికి తగిన హంగులు వారికి ఒక వర్గంగా ఉండవు. మరి ఉద్యమాన్ని నడుపుతున్న దెవరు? వీరు అనినిక్కచ్చిగా జెప్పడానికి లేదు చాలా వరకు అది స్వయం చాలితం.

ఉద్యమ స్వరూప స్వభావాలు ఆ విధంగా ఉన్నాయి కనుక దాన్ని ఏ ఒక్కవర్గం కాని పార్టీ కాని నిలుపజాలదు. పన్నెండు ఆంధ్రజిల్లాలలో అక్షరాలా రక్తపాతం జరుగుతున్నది. "పోలీసు కాల్పులలో ఐదుగురి మరణం" అన్నది తాజా పతాకశీర్షిక. అమాయక ప్రజలు చీమల్లా చస్తున్నారు. ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైంది. స్వయం చాలిత ఉద్యమం అనంతంగా సాగిపోతున్నది. ఎవరి అంచనాలకు సరితూగడంలేదు. ఆంధ్రప్రాంతం ఆర్థిక ఆత్మహత్యకు పాల్పడుతున్నది. కేంద్రం నిస్సహాయంగా చూస్తున్నది. చలనం కానరాదు. ఈ విషాద పరిస్థితిలో మరింత విషాదకరమైన విషయమేమిటంటే ఆంధ్రప్రాంతంలోనికి వెళ్ళి ఈ ఆత్మ వినాశనానికి స్వస్తి చెప్పాలని. ఉద్యమాన్ని మరో మార్గంలో నడపాలని చెప్పగల వ్యక్తిత్వం, ఆందోళనకారులను ఒప్పించగల వ్యక్తిత్వం కల నాయకుడు ఒక్కడైనాలేడు. పరిస్థితి చేయిదాటిపోయింది. ఆంధ్రప్రాంతంలో ప్రతివ్యక్తి అల్లకల్లోలపు పరిస్థితివల్ల ఒక రకమైన దిగ్భ్రాంతికి గురై తాము ఆశించిన లక్ష్యసాధనకుఅదొక్కటే మార్గమని నమ్మే స్థితికివచ్చారు అయినా కేంద్రనాయకత్వంమాత్రం ఆందోళనకారులు ఎప్పుడోఒకప్పుడు అలసటచెంది ఉద్యమంచల్లారిపోతుందనే ఆశతో కాలక్షేపం చేస్తున్నారు. ఇటువంటి ఆందోళనలో అలసట అనేది ఉండదని కేంద్ర నాయకత్వం గుర్తించాలి. కేంద్ర పాలకులు తమ ఆలోచనా యంత్రాంగాన్ని చక్కదిద్దుకొని. వర్తమాన ఆంధ్రోద్యమం యావదక్షిణ భారతదేశంపై క్రీనీడలను ప్రసరింపజేయగల ప్రమాదం ఉన్నదనే విషయాన్ని గుర్తించాలి.

పౌరజీవనాన్ని స్తంభింపజేయడంలో ఆందోళనకారులు పూర్తి విజయాన్ని సాధించారు. రోడ్డు రైలుమార్గాలపై రాకపోకలు స్తంభించినవి. సరుకుల రవాణా నిలిచిపోయింది. విద్యాలయాలు మూతబడినవి. ఆహారధాన్యాల మార్కెట్లు బోసిపోయినవి. సన్నకారు రైతులు చేయగలిగింది లేక మౌనంగా బాధలనుభవిస్తున్నారు. గుంటూరుజిల్లా ఆర్థికవ్యవస్థలో పొగాకు పంటది చాలా కీలకస్థానం. అక్కడ పొగాకు ఉత్పత్తిదార్లు అనుభవిస్తున్న బాధ ఊహించవలసినదే. మత్స్యపరిశ్రమ. పాడిపరిశ్రమ దెబ్బతిన్నాయి. బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్బంధంవల్ల నిలిచిపోయాయి. ఈ పరిస్థితిని చూచి మనోస్థైర్యం ఉన్నవారు తప్ప ఇంకెవ్వరూ హర్షామోదాలను ప్రకటించలేరు. ఒక వేళ ఏనాటికైనా రాష్ట్రవిభజన జరిగినా ఈనాడు అగ్రహావేశంతో ఆందోళన నడుపుతున్నవారు నివసించడానికిగాని. అధికారదాహంతో నాయకత్వం నెరపుతున్నవారు పాలించడానికిగాని ఏర్పడే రాష్ట్రం ఎలా ఉంటుంది? అతి సామాన్య అంచనాల ప్రకారమైనా ఇప్పటి వరకు జరిగిన ఆస్తి నష్టం 200 కోట్లమేర ఉంటుంది. దీని ప్రభావం పరోక్షంగా తెలంగాణా ప్రాంతంపైన కూడా ఉంటుంది. కరువు నివారణ పనులు స్తంభించిపోయాయి. ఇలా అంటున్నామంటే ఆందోళనకృతిమంగా కల్పించినదని విమర్శించడం. ఉద్దేశ్యంకాదు. ఆంధ్రప్రాంతాలప్రజలు కూడా తీవ్రమైన భావాలుకలిగి ఉన్నారన్న విషయం. ఈ సమస్యకు రాష్ట్ర విభజన ఒక్కటే పరిష్కారం అని నమ్ముతున్నారన్న విషయం కాదనలేము. పరిస్థితి చాలా దూరం వెళ్ళింది. కేంద్రం ఇంకా తన బాధ్యతను కప్పిపుచ్చుకోజూస్తున్నది. ఊరికే విచారాన్ని వ్యక్తపరచినందువల్ల ప్రయోజనంలేదు. సమస్యా పరిష్కారం సత్వరం చర్యలు తీసుకోవాలి.

ఇటువంటి విషాద నాటకాన్ని భారతదేశంలో తప్ప మరెక్కడా జరగనివ్వరు. మధ్యతరగతి, గ్రామీణవర్గాలకు చెందిన వారందరూ ఒక వలయంలో చిక్కుబడ్డారు. బయటికి రాలేక పోతున్నారు. ప్రతివాడికి ప్రక్కవాడు ఏమంటాడోననిభయం. కనుక పిచ్చితనానికి అంతమేలేదు. సమ్మెచేస్తున్న ఎన్.జి.వో.లకు తమ చర్య తమను సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని తెలుసు. అయినా బయటపడేమార్గం లేదు. వారి ఆర్థికస్థితి దీనంగా ఉన్నది, ఒక ప్రక్క లక్ష్యం. మరొకప్రక్క క్రమశిక్షణచర్యకు గురవుతామేమోనన్న భయం. ఇకవారుతాళలేరు. అని చెప్పి ఆందోళన, విరమించనూలేదు. విడివిడిగానాని, కొంతమంది కలిసికాని పనిలోకి తిరిగివస్తే కక్షసాధింపు చర్యలకు గురవుతామని భయం. పైనం పైన ఉండలేదు పొయ్యిలో దూకనూలేదు. కనుక రాజకీయనాయకులందరూ కలిసి ఢిల్లీలో కూర్చుని ఈ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని రూపొందించడం ఎంతైనా అవసరం. ఇప్పటికే చాలా తీవ్రమైనది. ఇకనైనా జ్ఞానోదయం కలగాలి.

## కళాశాలలో ప్రవేశానికి ఆంధ్రా-తెలంగాణ భేదం రాజ్యాంగ విరుద్ధం

### రాష్ట్రపతికోర్టు తీర్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 13

రాష్ట్రాన్ని ఆంధ్ర తెలంగాణా అనే రెండు వేర్వేరు పాంతాలుగా విభజించడం హైదరాబాద్‌లో నివసిస్తున్న ఆంధ్ర ప్రాంతీయులు. ఇతర పట్టణాలలోని ఆంధ్ర ప్రాంతీయులు అటూ రెండు తరగతులు కింద వర్గీకరించి నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రవేశాలు కల్పించే పద్ధతి రాజ్యాంగ విరుద్ధమని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ టి. బసవరెడ్డి ఒక రిట్ పిటిషన్‌పై తీర్పు చెప్పారు.

ఆంధ్ర ప్రాంతానికిచెందిన శ్రీ బి. వాగిరెడ్డి దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తి అనుమతిస్తూ దరఖాస్తుదారును పార్టీ బిమ్ డిగీకోర్టు మొదటి సంవత్సరం తరగతిలో చేర్చుకోవలసిందిగా కాలేజీ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో దరఖాస్తుదారుకు 186 మార్కులు లభించాయి ఎంపికైన అభ్యర్థుల జాబితాలో అతని పేరు చేర్చడమైనది ఫలానా తేదీలోగా సర్టిఫికేట్లు సమర్పించి, ఫీజు చెలించాలని ప్రిన్సిపాల్ దరఖాస్తుదారును ఆదేశించారు కాని ఆ తేదీకి పూర్వమే ప్రిన్సిపాల్‌నుండి వచ్చిన రెండవ లేఖలో దరఖాస్తుదారు ఎంపికను రద్దు చేసినట్టు వెయిటింగ్ లిస్టులో అతని పేరు ఉన్నట్టు తెలియజేశారు దానిపై దరఖాస్తుదారు రిట్ దాఖలు చేశారు

ఆంధ్ర ప్రదేశ్‌ను ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాలుగా విభజించడం. ఆంధ్రప్రాంతీయులను ఇంటనగరాలలో నివసిస్తున్నవారు ఇతరులు అనే రెండు తరగతులు కింద వర్గీకరించడం షెడ్యూలు తరగతులకు చెందిన అభ్యర్థులలో ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు తెలంగాణా ప్రాంతానికిచెందిన వారు అనే తరగతులుగా విభజించడం రాజ్యాంగంలోని 14 (15 వ ఆర్టికల్‌ను ఉల్లంఘిస్తున్నవని న్యాయమూర్తి పేర్కొన్నారు

## ప్రత్యేక రాష్ట్రోద్యమంతో నిజామాబాద్ జిల్లా పంచాయతీల మద్దతు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఫిబ్రవరి 13

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ నిజామాబాద్ జిల్లాలోని అన్ని పంచాయతీ సమితులు ఇటీవల ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించాయి

ఇంతకు ముందు జిల్లా పరిషత్తు కూడా ఇదేరకమైన తీర్మానాన్ని ఆమోదించింది

### రిలే నిరాహారదీక్షలు

తెలంగాణా కాంగ్రెస్ ఫోరం ఆధ్వర్యాన ఇక్కడ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.

ఈనెల 9న కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కూసన సత్యుడు డాక్టర్ వి వ్రతరావు శ్రీయుతులు గంగాధవన్ శ్రీనివాసరెడ్డి ఎం రాజేశ్వరగౌడ్, ఎన్ రామచంద్రరెడ్డి వెంకటరెడ్డి 10వ తేదీన జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఏ అజీజ్ జంగం మల్లయ్య ఎలోక్ బాలరెడ్డి శ్రీకాంతం ఇగ్గమోహన్ నిరశన దీక్ష వహించారు

### కోర్టుల బహిష్కరణ

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు వీలుగా పార్లమెంటులో ఒక బిల్లు పవేశపెట్టాలని కోరుతూ ఈనెల 19న కోర్టులు బహిష్కరించాలని నిజామాబాద్ జిల్లా న్యాయవాదుల సంఘ నిర్వహణ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు

## ఉపఖండంలో సమస్యల పరిష్కారానికి మూడు దేశాలమధ్య చర్చలు

### సమితి ప్రధాన కార్యదర్శి వాల్‌ధేమ్ సూచన

బాంకాక్ ఫిబ్రవరి 13 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ - పాకిస్తానీలమధ్య నెలకొన్న పరిస్థితి క్షమమైనదని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాల్‌ధేమ్ అన్నారు.

బంగ్లాదేశ్ గురించి పాక్ యుద్ధఖైదీలను స్వదేశానికి పంపడం పాకిస్తాన్‌లోని బంగా జాతీయులను బంగ్లాదేశ్‌లోని పాకిస్తాని జాతీయులను స్వదేశాలకు పంపేయడం ప్రధాన సమస్యలని వాల్‌ధేమ్ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

ఇండియా పాకిస్తాన్ బంగ్లాదేశ్ తమ విభేదాలను తమంతట తామే పరిష్కరించుకోవాలని వాల్‌ధేమ్ అన్నారు సమస్యల పరిష్కారానికి మూడుదేశాలమధ్య చర్చలు జరగాలని ఆయన సూచించారు

పరస్పర సంబంధాలు మెరుగుదలకు సిమా ఒప్పందం మంచి ఉదాహరణ అని ఆయన ఇక్కడి సమితి సిబ్బంది మద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు

## ఇళ్ళకు పాలసరఫరా పర్మిట్ రద్దు సంకల్పం విరమణకై విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 13

పాలసీసాలు ఇంటికిసరఫరాచేసేవిధంగా పర్మిట్లను ఈ పథకాన్ని రద్దుచేయాలన్న సంకల్పాన్ని విరమించాలని నగర కమ్యూనిస్టుపార్టీకార్యదర్శి శ్రీ అమోఘరామ్ విజ్ఞప్తి చేశారు

ముషీరాబాద్‌లో 1555వ నెంబరు పాలకేంద్రం నుండి ఇంటికు సరఫరాచేసే శ్రీ ఎన్ మల్లయ్య పర్మిట్‌ను రద్దుచేయరాదని కోరుతూ ఇతనిద్వారా పాలసీసాలు తప్పించుకుంటున్న వినియోగదారు పాలసరఫరా పథకం పాలట్ మేనేజర్ డాక్టర్ ఎమ్ పూర్ణచంద్రరావుకు ఒక వినతిపత్రం సమర్పించారు

## మెడిచల్‌లో జూనియర్ కాలేజీ ఏర్పాటుకై 50 వేలు విరాళం

హైదరాబాద్ ఫిబ్రవరి 13

మేడిచల్‌లో జూనియర్ కాలేజీ ఏర్పాటుకై రావలోల్లు సర్పంచ్ శ్రీ సి వెంకటామరెడ్డి 50 వేల రూపాయలు విరాళం ప్రకటించారు

హైదరాబాద్ (తూర్పు) సబ్ కలెక్టర్ శ్రీ అగ్నిహోత్రి విద్యార్థులు చెప్పడానికి ఏర్పాటైన సమావేశంలో యీ విరాళం ప్రకటించారు

## నిరాహారదీక్షలు

(1వ పేజీ తరువాయి)

శిబిరంలో ఆరుగురు వార్డ్ నెంబర్ 3లో నలుగురు సులాన్‌బజారులో ఐదుగురు బదవ వారులో ఐదుగురు దర్గాయిసుఫైన్ వద్ద ఐదుగురు షేక్‌పేట వద్ద నలుగురు గోల్కొండకోటవద్ద ఇద్దరు ఖైరతాబాద్‌లో ఎనిమిది మంది ఉస్మానియా వైద్య కళాశాలవద్ద ముగురు జహాన్‌నూమా వద్ద నలుగురు. మెహిదీపట్నంవద్ద ముగ్గురు కార్వాన్‌లో ఐదుగురు మసీమ్‌జంగ్ టిడ్డివద్ద నలుగురు గౌతంగూడా చమన్‌వద్ద నలుగురు నిరశన దీక్షలో ఉన్నారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం సెన్స్ కళాశాలవద్ద ఏర్పరచిన క్యాంపులో కెమిస్ట్రీ శాఖకు చెందిన డాక్టర్ రామారావు దేశపాండే బి భారత్‌కుమార్ విశ్వవిద్యాలయ విద్యార్థులు రిలే నిరాహార దీక్ష పూనారు

కేంద్రరాజధానిలో పికెటింగ్‌వద్ద కంటోన్మెంట్ పార్కులో నలుగురు విద్యార్థులు రిలే నిరాహార దీక్ష పూనారు

సులాన్‌బజారులోని తిలక్ విగ్రహం వద్ద ప్రత్యేక రాష్ట్రానికై కాజలక్ష్మీకాంత శర్మ ఆమరణ నిరశనదీక్ష పూని నేటికి నాలుగు రోజులైనది మాస్టర్ రమేశ్ కుమార్ నిరశన దీక్ష పూని నేటికి రెండవ రోజు

రాజేంద్రనగర్‌బ్లాక్ తాలూకా కాంపస్ ఫోరమ్ ఆధ్వర్యాన రిలే నిరాహార దీక్షలను నిర్వహించుతున్నారు బి ద్యేల్ గ్రామ అధ్యక్షులు ఎం నరసింహారావు నిరశన దీక్షా శిబిరానికి పారంభోత్సవం చేశారు కిస్మతిపూర్ పంచాయతీ సర్పంచు శ్రీ నారాయణగౌడ్ గారు అభివృద్ధి అధికారులుగా శిక్షణ పొందుతున్నారు విద్యార్థి నాయకులు నిరశన దీక్షలో ఉన్నారు.

## కైరోలో విద్యార్థులకు పోలీసులకు మధ్య ఘర్షణలు

కైరో, ఫిబ్రవరి 13 (యు.ఎన్ ఐ)

కైరో చుటుపక్కల నగరంలోని విశ్వవిద్యాలయాలలోని పోలీసులకు విద్యార్థులకు మధ్య సంఘర్షణలు నిన్న రెండవ రోజునకూడా కొనసాగాయి

ఈ సంఘర్షణలో 40మంది పోలీసులకు గాయాలు తగిలాయని పోలీసులు విద్యార్థులను అరెస్టు చేసారని డి పి ఎ వారాసంస్థ తెలియజేసింది

విద్యార్థులను అదుపులో ఉంచడానికి పోలీసులు బాష్పవాయువును తీవ్రంగా ప్రయోగించినట్లు ఈ వార్తా సంస్థ పేర్కొన్నది

## సగరంలో స్టేట్‌బ్యాంక్ వద్ద సత్యాగ్రహం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 18

ప్రత్యేక తెలంగాణాను కోరుతూ గన్ పౌండ్రీలోని హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ముందు పదిమంది యువకులు విద్యార్థులు సత్యాగ్రహం చేశారు.

తెలంగాణా ప్రజాసమితి తమ ఉద్యమంలో భాగంగా నేటికి ఆరు రోజులుగా సత్యాగ్రహాన్ని జరుపుతున్నది నేటి సత్యాగ్రహంలో ప్రజాసమితి తెలంగాణా విద్యార్థి కార్యాచరణ కమిటీ, సమాజవాది యువజనసభ సభ్యులున్నారు విషేధాజ్ఞలు ఉల్లంఘించి అరెస్టయిన వారు పి సురేశ్ ఎం ఎల్లయ్య యాదవ్ ఎం ఎ అన్సారీ సి రనంజయ్. కె మల్లేశ్ సి పాండు, ఎస్ లక్ష్మణ్ ఎ అమర్‌రెడ్డి, టి.రవీందర్ ఎస్ శ్రావణ్‌కుమార్

ప్రజాసమితి అధ్యక్షులు శ్రీయుతులు బి సత్యనారాయణరెడ్డి సీతల్ సింగ్ లక్ష్మారి, ఆర్ బిమూలి కూసన సభ్యురాలు శ్రీమతి జ ఈశ్వరీబాయి, హంసీ కుమార్ జి స్వాల్ ఎన్ హరి, పి.ముత్యాలరావు సత్యాగ్రహాలను అభినందించారు బి సత్యనారాయణరెడ్డి తొలుత గన్‌పార్కులోని నిరశనదీక్షా శిబిరాన్ని సందర్శించి వచ్చారు లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌వద్ద విద్యార్థులు రిలే నిరాహారదీక్షా శిబిరానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు తుకారామ్. బి ఆనంద్‌సింగ్ పి ఆర్.పాటిల్, పార్థసారథి 24 గంటల నిరశన దీక్ష పూనారు

ఢిల్లీలో జరుగుతున్న సంప్రతింపుల గురించి శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రధానిసూ ప్రజలు రాష్ట్ర విభజనను కోరుతున్నారని 1956- 1969వలె ప్రజాభిప్రాయం కోరుతున్నారని

## బంగ్లాదేశ్ తీవ్రవాద నాయకుడు అరెసు

ధాకా ఫిబ్రవరి 13 (యు ఎన్ ఐ)

తీవ్రవాద నాయకుడు టిప్పు (అమీనుల్ హక్)ను నిన్న ధాకాలో ఒక ఇంటిలో అరెస్టుచేసినట్టు పోలీసులు చెప్పారు రాజధానిలోని అత్యంత ప్రాంతంలో తీవ్రవాదులు సాగిస్తున్న కార్యకలాపాలకు టిప్పు నాయకుడని తెలిసింది.

పోలీసులు ఈ సందర్భంలో ఇదరు స్త్రీలతోసహా మొత్తం 9 మందిని అరెస్టు చేసారు వీరి నుండి ఆయుధాలను తీవ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టయిన వారిలో ఇద్దరిపేర్లు రంజిత్ చక్రవర్తి మనోరంజని చక్రవర్తి అని వీరు భారతీయులని తెలిసింది

## నాడియాజిల్లాలో ముగ్గురు ప్రముఖ నక్సలైట్లు అరెసు

కృష్ణనగర్ ఫిబ్రవరి 13 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలోని నాడియా జిల్లాలో ముగ్గురు ప్రముఖ నక్సలైట్లను నిన్న పోలీసులు అరెసు చేశారు

లైసెన్స్ లేకుండా రివాల్వర్ కలిగి నన్నందుకై మరొక వ్యక్తిని చక్రావద్ద నిన్న పోలీసులు అరెస్టుచేయగా అతడిని విడిపించడానికై అతని సహచరులు చేసిన యత్నం విఫలమైనది

## సగరంలో స్టేట్‌బ్యాంక్ వద్ద సత్యాగ్రహం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 18

ప్రత్యేక తెలంగాణాను కోరుతూ గన్ పౌండ్రీలోని హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ముందు పదిమంది యువకులు విద్యార్థులు సత్యాగ్రహం చేశారు.

తెలంగాణా ప్రజాసమితి తమ ఉద్యమంలో భాగంగా నేటికి ఆరు రోజులుగా సత్యాగ్రహాన్ని జరుపుతున్నది నేటి సత్యాగ్రహంలో ప్రజాసమితి తెలంగాణా విద్యార్థి కార్యాచరణ కమిటీ, సమాజవాది యువజనసభ సభ్యులున్నారు విషేధాజ్ఞలు ఉల్లంఘించి అరెస్టయిన వారు పి సురేశ్ ఎం ఎల్లయ్య యాదవ్ ఎం ఎ అన్సారీ సి రనంజయ్. కె మల్లేశ్ సి పాండు, ఎస్ లక్ష్మణ్ ఎ అమర్‌రెడ్డి, టి.రవీందర్ ఎస్ శ్రావణ్‌కుమార్

ప్రజాసమితి అధ్యక్షులు శ్రీయుతులు బి సత్యనారాయణరెడ్డి సీతల్ సింగ్ లక్ష్మారి, ఆర్ బిమూలి కూసన సభ్యురాలు శ్రీమతి జ ఈశ్వరీబాయి, హంసీ కుమార్ జి స్వాల్ ఎన్ హరి, పి.ముత్యాలరావు సత్యాగ్రహాలను అభినందించారు బి సత్యనారాయణరెడ్డి తొలుత గన్‌పార్కులోని నిరశనదీక్షా శిబిరాన్ని సందర్శించి వచ్చారు లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌వద్ద విద్యార్థులు రిలే నిరాహారదీక్షా శిబిరానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు తుకారామ్. బి ఆనంద్‌సింగ్ పి ఆర్.పాటిల్, పార్థసారథి 24 గంటల నిరశన దీక్ష పూనారు

ఢిల్లీలో జరుగుతున్న సంప్రతింపుల గురించి శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రధానిసూ ప్రజలు రాష్ట్ర విభజనను కోరుతున్నారని 1956- 1969వలె ప్రజాభిప్రాయం కోరుతున్నారని

## ఇళ్ళకు పాలసరఫరా పర్మిట్ రద్దు సంకల్పం విరమణకై విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 18

పాలసీసాలు ఇంటికిసరఫరాచేసేవిధంగా పర్మిట్లను ఈ పథకాన్ని రద్దుచేయాలన్న సంకల్పాన్ని విరమించాలని నగర కమ్యూనిస్టుపార్టీకార్యదర్శి శ్రీ అమోఘరామ్ విజ్ఞప్తి చేశారు

ముషీరాబాద్‌లో 1555వ నెంబరు పాలకేంద్రం నుండి ఇంటికు సరఫరాచేసే శ్రీ ఎన్ మల్లయ్య పర్మిట్‌ను రద్దుచేయరాదని కోరుతూ ఇతనిద్వారా పాలసీసాలు తప్పించుకుంటున్న వినియోగదారు పాలసరఫరా పథకం పాలట్ మేనేజర్ డాక్టర్ ఎమ్ పూర్ణచంద్రరావుకు ఒక వినతిపత్రం సమర్పించారు

## మెడిచల్‌లో జూనియర్ కాలేజీ ఏర్పాటుకై 50 వేలు విరాళం

హైదరాబాద్ ఫిబ్రవరి 18

మేడిచల్‌లో జూనియర్ కాలేజీ ఏర్పాటుకై రావలోల్లు సర్పంచ్ శ్రీ సి వెంకటామరెడ్డి 50 వేల రూపాయలు విరాళం ప్రకటించారు

హైదరాబాద్ (తూర్పు) సబ్ కలెక్టర్ శ్రీ అగ్నిహోత్రి విద్యార్థులు చెప్పడానికి ఏర్పాటైన సమావేశంలో యీ విరాళం ప్రకటించారు

ఆసక్తులు అధికారులు కూడా పాల్గొనవలసిన ఒక తీర్మానంలో

## సమైక్యతను పరిరక్షించాలని నల్లగొండజిల్లా కాంగ్రెస్ వాదుల సమావేశం విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 18 (పి టి ఐ)

రాష్ట్ర సమైక్యతను పరిరక్షించాలని నిన్న యాదగిరి గుట్టలో జరిగిన నల్లగొండ జిల్లా కాంగ్రెసుకు చెందిన సమైక్యతావాదుల సమావేశంలో తీర్మానించారు వేర్పాటు ఉద్యమం ప్రజా ఉద్యమం కాదని ఇది "అభివృద్ధి నిరోధకుల ఉద్యమమని" ఆ తీర్మానంలో పేర్కొన్నారు

సమావేశం మాజీ మంత్రి శ్రీ టి హయగీవాచారి అధ్యక్షతన జరిగింది మాజీ మంత్రి శ్రీ ఎ వాసుదేవరావు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ తులసీదాసు ఈ సమావేశానికి హాజరైనారు జిలాలోని అరుగురు శాసన సభ్యులు, ఏడు తాలూకాలకు చెందిన 250 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, 100 మంది సర్పంచులు సమావేశానికి హాజరైనారు

ప్రత్యేక ఆందోళనమంత్రాలోపాల్గొంటున్నవారు దౌర్జన్య చర్యలను విరనాడి ప్రజాస్వామ్య పద్ధతులను అవలంబించాలని అందులో కోరారు

ప్రధాని శ్రీమతి ఇందిర నాయకత్వం పట్ల ఈ సమావేశంలో పూర్ణ విశ్వాసం ప్రకటించారు.

పదుత్యోద్యోగులు రాజకీయ ఆందోళనలో పాల్గొనవద్దని ఒక తీర్మానంలో అభ్యర్థించారు రాష్ట్రం తీవ్ర కరవు పరిస్థితి నెదుర్కొంటున్న తరుణంలో ప్రభుత్వోద్యోగులు ప్రజాజీవితాన్ని కల్లోలపరచరాదని అందులో కోరారు

కాసాన సభ్యులు శ్రీ ఎన్. రాములు, పి. శ్రీనివాసరావు, కుమారి కమల తుపనగిరి మార్కెట్ కమిటి అధ్యక్షుడు శ్రీ ఎ నాగేంద్రరావు తదితరులు కూడా సమావేశంలో ప్రసంగించారు

## ఆంధ్రలో ట్రెయిన్ సర్వీసుల పునరుద్ధరణకు యత్నాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 18

రెండు మూడు రోజులలో ఆంధ్ర పాంతంలో రళ్ళ రాకపోకలను తిరిగి ప్రారంభించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్ సి సరీన్ నేడు విలేకరులతో చెప్పారు

కొన్ని రూట్లలో రైళ్ళ రాకపోకలు ఇదివరకే పారంభమైనాయనీ ఈవారంలో ఇంకా కొన్ని ట్రెయిన్ సర్వీసులను పునరుద్ధరిస్తారని శ్రీ సరీన్ చెప్పారు.

## ఆంధ్రప్రాంత మోటారు శకటాలసూర్యాపేటలో ఆపి పన్నుల వసూలు

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట, ఫిబ్రవరి 13

ఆంధ్రప్రాంతంలో వాహనాలకు పన్నులు చెల్లించని వారి నుండి పన్నులు రాబట్టడానికి అధికారులు ఒక కొత్తపద్ధతి అవలంబిస్తున్నారు

హైదరాబాద్-విజయవాడరోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను సూర్యాపేటవద్ద ఆపి పన్నులు చెల్లించిన వాహనాలను విడిచిపెట్టి పన్నులు చెల్లించని వాహనాలను అపు చేసుకుంటున్నారు పదవ తేది నుండి నేటివరకు ఈ విధంగా పెట్రోలరీలను మోటారువాహనాలను ట్యాక్సీలను స్వాధీనం చేసుకోగా కొన్ని వేల రూపాయలు వసూలయినవి

ప్రత్యేకంగా ఇక్కడికివచ్చిన ట్రాన్స్‌పోరుశాఖ అధికారి స్థానిక పోలీసుల సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అమ్మకంపన్ను ఇతర పన్నులు కూడా ఇదే విధంగా వసూలు చేయడానికి యత్నిస్తున్నారు

## వరంగల్ వైద్యకళాశాల ఆంధ్ర విద్యార్థులు తిరిగి రావచ్చునని సరీన్ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 18

ఆంధ్ర విద్యార్థులు కళాశాలకు తిరిగి రావడానికి అనుకూల వాతావరణం ఏర్పడిందని వరంగల్ వైద్యకళాశాల అధికారులు అప్పుడు భావిస్తున్నారని రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హ

# నేపాల్ భారతదేశాల మధ్య దృఢతర మైత్రి సంబంధాలకు నాంది

## ప్రధాని పర్యటన ఫలితాలపై వివరణ

కాట్మాండూ ఫిబ్రవరి 13 (పి టి ఐ)

గత దశాబ్దంలో కొరవడిన సంస్కార విశ్వాసం ప్రాతిపదికగా భారత నేపాల్ దేశాల మధ్య పూర్వ సంబంధాలను పునరుద్ధరించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేపాల్ పర్యటన ఒక మంచి పునాదిని వేసిందని ఆమెతో సహా పర్యటనలో ఉన్న పి టి ఐ ప్రత్యేక విలేకరి శ్రీ పి.ఎస్. లక్ష్మణ్ తెలిపారు.

అటు నేపాల్ ప్రభుత్వానికీ, ప్రజలకు ఇటు ప్రధానికి ఈ పర్యటన త్రిపక్షీ భవిష్యత్సంబంధాల విషయంలో విశ్వాసాన్ని కలుగజేసింది.

నేపాల్ యువ నరేంద్రుడు ఆమె నమైత్యతకు సుస్థిరత్వానికి ప్రతీకగా అభివర్ణించారు. 56వేల హిమాలయ రాజ్యంలోని పెక్కు భాషలు మాట్లాడే కోటిమంది ప్రజల శ్రేయోభివృద్ధివల్ల భారతదేశానికి గల అనుకూలతను ఆమె వ్యక్తీకరించారు.

సర్వ స్వతంత్ర ప్రతిపత్తి గలిగివున్న పొరుగురాజ్యం అంతరంగిక వ్యవహారాల విషయంలో ఏవిధమైన జోక్యం కలుగజేసుకోబోమని ఆమె స్పష్టం చేసారు.

నేపాల్ రాజుతోను, ప్రధాని త్రిభువన్ తో ఆమె విడిగా జరిపిన చర్చలలో 28 సంవత్సరాల మైత్రీ ఒడంబడికను పొడిగించే ప్రయత్నాన్ని ప్రస్తావించారు.

ఉపఖండంలోని అన్ని దేశాలతో శాంతి సంబంధాలు సవరించుకోవడానికి భారత ప్రభుత్వం చేసున్న ప్రయత్నాలను నేపాల్ పాలకులు ప్రశంసించారు.

ఢిల్లీకి బయల్దేరి రావడానికి ముందు పత్రికా విలేకరులతో జరిపిన గోష్ఠిలో తమధ్యనే రాజ్యాభిషిక్తుడైన వీరేంద్ర రాజుతో వివిధ సమస్యలపై తనకుగల ఏకాభిప్రాయాన్ని ప్రధాని వ్యక్తంచేసారు.

వీరేంద్రరాజుతో ఆమె రహస్యంగా సంభాషించారు కాబట్టి ఎర్చిల వివరాలు అనేకు సహాయకులుగా ఉన్న అధికారులకు సైతం తెలియదు. చర్చలు మైత్రీపూర్వకంగాను, సంతృప్తికరంగాను సాగినాయని రాజ ప్రాసాద అధికారి అన్నారు.

ఉభయ దేశాలకు ఉమ్మడిగాగల ఆదర్శాలు ఆకాంక్షలను గురించి, ఉమ్మడి సమస్యలను గురించి ఆమె ప్రస్తావించారు.

సహాయాన్ని పెంచాలన్న అభ్యర్థనకు భారత ప్రధాని సమ్మతి తెలియజేసారు.

## మహారాష్ట్ర ఉభయ సభల సమావేశంనుండి ప్రతిపక్షాల వాకౌట్

బొంబాయి ఫిబ్రవరి 13 (యు ఎన్ ఐ)

మహారాష్ట్ర శాసనసభ ఉభయసభల సంయుక్త సమావేశంలో నిన్న గవర్నర్ ప్రసంగం ముగియబోయేటప్పుడు ప్రతిపక్ష సభ్యులందరూ "వాకౌట్" చేశారు.

గవర్నరు ప్రసంగం ముగియనున్న తరుణంలో విధాన పరిషత్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ శరద్ రావ్ పాటిల్, విధానసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ డి బి పాటిల్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ తమ ప్రకటనలను చదివారు.

రాష్ట్రంలోని వర్షాభావంవల్ల ఏర్పడిన కరువు పరిస్థితిని ఎక్కువదిద్దటంలో ప్రభుత్వం విఫలమైందని వారు తమ ప్రకటనలలో ఆరోపించారు.

కరువు ఏర్పడిన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ మిచ్చిన హామీలు అమలు జరగలేదని వారన్నారు.

ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు ప్రారంభించగా కాంగ్రెస్ సభ్యులు బలంపై గుడ్డి చప్పుడు చేయడం ప్రారంభించారు. ఈ గందరగోళం జరుగుతున్న సమయంలో గవర్నర్ నిలబడియే ఉండి పోయారు.

ప్రతిపక్ష నాయకుల ప్రకటనల అనంతరం ప్రతిపక్ష సభ్యులందరూ శాసనసభ నుండి వాకౌట్ చేశారు.

కరువు ప్రాంతాల ప్రజలకు పదిహేను రోజులకు 12కిలోల చొప్పున ఆహార ధాన్యాలు లభింపజేయాలని, కరువు నివారణ కార్యక్రమాలలో పాల్గొంటున్న కూలీలకు రోజుకు 4 రూపాయల కూలీ అభింపజేయాలని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు.

ప్రతిపక్ష సభ్యుల నిష్క్రమణ అనంతరం గవర్నర్ తన ప్రసంగంపూర్తి చేశారు.

## మధ్యప్రదేశ్ గ్రామంలో పోలీస్ కానిస్టేబుల్ హత్య

ఝాన్సీ, ఫిబ్రవరి 13 (యు ఎన్ ఐ.)

మధ్యప్రదేశ్‌లోని టికాంగఢ్ జిల్లా, నివారివద్ద హుకుమ్‌సింగ్ అనే పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌ను అయిరాల్ గ్రామస్తులు ఇటీవల హత్యచేసినట్టు నేడిక్కడికి ఆలస్యంగా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

క్రిమినల్ కేసుతో సంబంధంగల కొంతమంది గ్రామస్తులను అరెస్టు చేయడానికి శ్రీ హుకుంసింగ్ నాయకత్వాన ఒక పోలీస్‌దళం అక్కడికి వెళ్ళినపుడు ఈ సంఘటన జరిగినది.

దుండగులు మాత్రం తప్పించుకొని పారిపోయారు.

## ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకుల రిలే నిరాహార దీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 13

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతములో రిలే నిరాహారదీక్షలకై 8వ తేదీన ఏర్పరచిన శిబిరాన్నికాక మరో శిబిరాన్ని నేడు ఏర్పరచారు. విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు నేడు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్ రెడ్డి (కెమిస్ట్రీశాఖ) డాక్టర్ కె బాలమిరుద్దీన్ రీడర్ ఇంగ్లీషు ఇ నరసింహారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయ యస్ జి వోల సంఘం సంయుక్త కార్యదర్శి విద్యార్థులు డి. ఎం. జెశ్మి పకాశరావు త్యాంపస్ కళాశాల ప్రతినిధి ఎస్ సామిరెడ్డి కె మకారెడ్డి ప్రభాకరరెడ్డి జి సి ఆర్ నాయుడు ఆంధ్రవిద్యార్థి జి రామిరెడ్డి నేడు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

## కరీంనగర్ నాల్గవ తరగతి సిబ్బంది సంఘ భవనానికి శంకుస్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, ఫిబ్రవరి 13

తెలంగాణా నాల్గవ తరగతి సిబ్బంది సంఘం కరీంనగర్‌శాఖ నూతన భవన నిర్మాణానికి, ఇటీవలజిల్లాకలెక్టర్ శ్రీ ఎం. శ్రీనివాసన్ శంకుస్థాపన చేశారని సంఘాధ్యక్షుడు శ్రీ ఎ రాములు తెలియజేశారు.

దీని నిర్మాణానికి కొంత నిధిని ఇవ్వడానికి కూడా కలెక్టర్ హామీ ఇచ్చారని ఆయన తెలియ జేశారు.

## నగరం నుండి అదనంగా జిల్లాలకు ఎక్స్‌ప్రెస్ బస్సులు

హైదరాబాద్, ఫిబ్రవరి 13

1. సూర్యాపేట మీదుగా హైదరాబాద్ నుండి కోదాడకు 2 తువనగిరి మీదుగా హైదరాబాద్ నుండి యాదగిరిగుట్టకు 3. సూర్యాపేట మీదుగా హైదరాబాద్ నుండి బత్నానికి 4. హైదరాబాద్ నుండి మహబూబ్‌నగరానికి నేటి నుండి రోడ్డు రవాణా సంస్థ అదనంగా ఎక్స్‌ప్రెస్ బస్‌లను నడుపుతున్నది.

కోదాడకు వెళ్ళే ఎక్స్‌ప్రెస్ బస్సు హైదరాబాద్ నుండి ఉదయం 6-30 10-00 పగలు 1-00 4-30 గంటలకు బయలుదేరి కోదాడకు ఉదయం 10-15 పగలు 1-45, 4-45 రాత్రి 8-15 గంటలకు చేరుతవి. కోదాడ నుండి ఉదయం 8-00, 11-35పగలు 2-45 సాయంత్రం 6 గంటలకు బయలుదేరి హైదరాబాద్‌కు ఉదయం 11-45 పగలు 3-30సాయంత్రం 6-30 రాత్రి 9-45కు చేరుతాయి.

హైదరాబాద్ నుండి యాదగిరిగుట్టకు ఎక్స్‌ప్రెస్ బస్‌లు ఉదయం 7-30పగలు 2-15 నిముషాలకు బయలుదేరి యాదగిరిగుట్టకు ఉదయం 9-10, పగలు 3-55కు చేరుతాయి. యాదగిరిగుట్ట నుండి ఉదయం 11-00, పగలు 5-30 గంటలకు బయలుదేరి హైదరాబాద్‌కు పగలు 12-40 రాత్రి 7-10 గంటలకు చేరుతవి.

జమ్మానికి వెళ్ళే ఎక్స్‌ప్రెస్ సర్వీసు హైదరాబాద్‌లో రాత్రి 9-00 బయలుదేరి జమ్మానికి రాత్రి 1-15 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో జమ్మంలో ఉదయం 10-30కి బయలుదేరి హైదరాబాద్‌కు 2-45 నిముషాలకు చేరుతుంటుంది.

మహబూబ్‌నగర్‌కు హైదరాబాద్‌నుండి నాన్ స్టాప్ బస్సు ఉదయం 8-30కి బయలుదేరి మహబూబ్‌నగర్‌కు 10-30 నిముషాలకు చేరుతుంది మహబూబ్‌నగర్ నుండి 11 గంటలకు బయలుదేరి హైదరాబాద్‌కు పగలు 1-00కు చేరుతుంది ఎక్స్‌ప్రెస్ బస్ హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్‌కు పగలు 2-30కి బయలుదేరి 6 గంటలకు చేరుతుంది తిరుగు ప్రయాణంలో మహబూబ్‌నగర్ నుండి రాత్రి 7 గంటలకు బయలుదేరి 9-30 నిముషాలకు హైదరాబాద్‌కు చేరుతుంది.

## కోటకొండ, నిడుగుర్తి పాఠశాలల గదుల నిర్మాణానికి 10 వేలు

మక్తల్, ఫిబ్రవరి 13

మక్తల్ పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ రామచంద్రరావు అధ్యక్షత వహించారు. కోటకొండ, నిడుగుర్తిలో పాఠశాలల గదుల నిర్మాణానికి సమితి [illegible] వేల రూపాయలు మంజూరు చేసింది.

మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక గ్రంథాలయ సభ్యునిగా దత్తాద్రి సర్పంచ్ శ్రీ డి వెంకటరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమితిలో కార్యక్రమాల గురించి బ్లాక్ డవలప్‌మెంట్ అధికారి శ్రీ మురళీధరరావు వివరించారు.

## నేడు ఉపనిషత్‌కౌముది గ్రంథ ఆవిష్కరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 13

శ్రీ గాయత్రి పీఠ 21వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ గాయత్రి పీఠాధిపతులు రచించిన "ఉపనిషత్ కౌముది" గ్రంథాన్ని న్యాయమూర్తి శ్రీ గొల్లపూడి వెంకటరామశాస్త్రి ఈ నెల 14వ తేదీన సాయంత్రం 6గంటలకు ముషీరాబాద్‌లోని శ్రీ సచ్చిదానంద ఆశ్రమంలో ఆవిష్కరిస్తారు.

## ఆంధ్రప్రదేశ్ విభజనకు అకాలీదళ్ మద్దతు

జలంధర్, ఫిబ్రవరి 13 (యు ఎన్,ఐ)

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుచేయాలనే అభ్యర్థనను అకాలీదళ్ (గుర్నామ్ సింగ్) బలపరచింది. ప్రత్యేక రాష్ట్రవాదులకు తమ మద్దతు తెలిపేందుకై ఐదుగురు సభ్యులతో కూడిన ప్రతినిధిబృందాన్ని ఆంధ్రప్రదేశ్ పంపాలని అకాలీదళ్ నిర్ణయించింది.


చేనేత వస్త్రాలలో
అభిలాష గలవారికి శుభవార్త
రేపే గొప్ప ప్రారంభం
హ్యాండ్లూమ్ ఫాబ్రిక్స్
సేల్స్ ఎంపోరియం
రాజ్‌భవన్‌రోడ్ ఖైరతాబాద్ హైదరాబాద్
(Jamsheed)

డిస్ట్రిబ్యూటర్లు కావలెను
తెలంగాణా ప్రాంతంలో తమ ఉత్పత్తులను వెజిటబుల్ ఆయిల్స్ మరియు సబ్బులు అమ్ముటకు డిస్ట్రిబ్యూటర్లను నియమించుటకు హైదరాబాదు వనస్పతి లిమిటెడ్‌వారు దరఖాస్తులు కోరుచున్నారు. అభిలాషగల పార్టీలు 5-9-270 జాన్స్ లేన్ గన్‌ఫౌండ్రి, హైదరాబాదు-500001 లోని కార్యాలయమునకు దరఖాస్తులు పంపవలెను.

బోరింగ్ చేసి మీ నీటి సరఫరా సమస్యను పరిష్కరించండి
అతి సమర్థమైన, తొందరలేని
Wasp PUMPS FOR EVERY PURPOSE
FORMERLY 'MYERS'
డీపవెల్ ఇజెక్టో జెట్ పంపును అమర్చండి.
ముఖ్య లక్షణాలు:
● 50 మిల్లిమీటర్లు లేక ఎక్కువ నడిమి కొలతగల బోర్‌లకు నదుపాయమైనది.
● 65 మీ. లోతునుండి నీరు తోడి, భూమిపైన 45 మీ. వరకు ఎత్తగలదు.
● దానినుండి 100 మీ. దూరంలో కూడ అమర్చ వచ్చును.
● దానిలో కదిలే భాగాలు ఏవి లేవు. మానె వేయ నక్కరలేదు.
దాని కాలము తొందరలేకుండ పనిచేస్తుంది. ఎన్నికలో, అమర్చుటలో, పంపు నిర్వహణలో మా సహాయము తప్పక దొరుకుతుంది.
సంప్రదించండి:
వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
పోస్టుబాక్స్ నెం 1514, 7-2-200/1, మాసమండి రోడ్, సికిందరాబాద్ (ఆ.ప్ర) 500003.
Dataram-WS 144 TL



## ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

పారం ఎస్. టి. యు
స్కీము నెం. 21/73

[ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315వ రూలు]

సమర్థవంతమైన మితవ్యయముతో కూడుకున్న కో ఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకం తయారుచేయు ప్రయత్నములో వున్నది కాన ప్రజా ప్రయోజనముల కొరకు షెడ్యూలు I లో తెలియపరచినట్లు ఏరియా/రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడిపించేందుకు కార్పొరేషన్ అభిప్రాయ పడుచున్నది

మరియు అందుచేత ఈ అవసరముకొరకై దిగువ నియమబడిన షెడ్యూలు II లో తెలియపర్చబడినట్లు రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని సిద్ధము చేసినది అది ప్రజలకు తెలియపర్చుటకు మోటారు వాహనముల చట్టం 1988 యొక్క 68-సి సెక్షన్ క్రింద కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురింపబడినది

### షెడ్యూలు - I

1 సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేదా రూటు
ఎ) నిజామాబాద్-బోధన్-భోకర్
బి) బోధన్-పోతంగల్
సి) బోధన్-ఎత్తొండ
డి) బోధన్-కల్లూరు

### షెడ్యూలు - II

1 రూటు (ఇయబడేరు కేంద్రాలు మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు
ఎ) నిజామాబాద్-బోధన్ (వయా) మంగల్‌పాడ్ ఎడ్డపల్లి (80 కి మీ
బి) బోధన్-పోతంగల్ (వయా) దుబ్బాక దోమంగిరి మరియు కల్లూరు 31 కి మీ)
సి) బోధన్-ఎత్తొండ (వయా) దుబ్బాక మరియు కోటగిరి (21 కి మీ)
డి) బోధన్-కల్లూరు (వయా) సాలూర్ బాత్‌పూర్ హంస (19 కి మీ)

2. పట్టణ సర్వీసా లేక మొఫిసిల్ సర్వీసా, మొఫిసిల్ సర్వీసు అయితే ఆర్డినరీ సర్వీసా, లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా

స్టేజి క్యారేజ-మొఫిసిల్ సర్వీస్ ఆర్డినరీ సర్వీసు

3 పూర్తిగా లేదా పాక్షికంగా లేదా ఇతర తా ఇతరవ్యక్తులుగానిమినహాయింపులతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూటులోనూ నడవవలసిన వాహనముల సంఖ్య
ఎ) బస్సు
బి) సీటింగ్ కెపాసిటీ

దిగువ తెలియపర్చబడిన మేరకు ఇతర వ్యక్తుల, పూర్తిగా మినహాయింపులతో 2 బస్సులను నడుపుటకు సంకల్పించబడినది

సెలూన్
31 నుండి 54 సీటింగ్ వరకు కెపాసిటీ

4 పూర్తిగా లేదా పాక్షికంగా లేదా ఇతర తా ఇతర వ్యక్తులు మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోనూ నడుపవలసిన బస్సుల సంఖ్య

దిగువ తెలియపర్చబడిన మేరకు తప్ప ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులతో

5. వాహనాలను నడపటానికి ఉద్దేశించబడిన వేళలు

డిమింగ్ ప్రకటన ఇతపర్చబడినది

6 ప్రత్యేక సందర్భాలలో సమకూర్చడానికి వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులో వుంచ సంకల్పించబడిన వాహనాల సంఖ్య

షెడ్యూలు సర్వీసులో నిర్వహించుటకు కావలసిన మొత్తం వాహనాల సంఖ్యలో 12½% రిజర్వుగా ఉంచబడును

7 వాహనాలకు హౌసింగ్ నిర్వహణ మరియు మరమ్మత్తులు చేయబడిన ఏర్పాట్లు

వస్తువు వున్న మరియు నిర్మాణానికి ఉద్దేశించబడిన ఎ పి ఎస్ ఆర్ టి సి డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు సౌకర్యాలను సమకూరుస్తాయి

8 ప్రయాణికుల సౌకర్యానికి సౌలభ్యానికి చేయదలచిన ఏర్పాట్లు

ముఖ్యమైన టాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారి ప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది దీనికి అదనంగా ముఖ్యమైన వదేశాలలో వేసవి కాలంలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయుటకు సంకల్పించబడినది

9 రూటుల సర్వీసులకు సంబంధించిన టింకెట్ల్ ధరలను పరిశీలించ సంకల్పించిన సాధనాలు మరియు హాళ్లులకు చేయదలచిన ఏర్పాట్లు

బస్సు స్టేషన్లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన టాఫిక్ కేంద్రాలవద్ద టికెట్ బోర్డులు ప్రదర్శించబడతాయి

10 ప్రయాణికులు అదనంగా సామాగిని తీసుకవెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడినదా?

ప్రయాణికులు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వారావ తికల పార్శిళ్ళు వ్యక్తులు వెంటరాని పార్శిళ్ళు మరియు పోస్టల్ మెయిల్ సంచులు అనుమతించబడతాయి.

11 రాష్ట్ర రవాణాసంస్థ సమర్పించాలని అభిలషించే ఏఇతర సమాచారమైనా

సం/- [కె వి యస్. సూర్యనారాయణ]
హోదా జనరల్ మేనేజరు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
(రాష్ట్ర రవాణా సంస్థ అండర్ టేకింగ్)

ముషీరాబాద్
హైదరాబాదు-20
తేదీ: 30-1-1973

స్కీము నిబంధన:- 1 దిగువ వాటికి స్కీము వర్తించదు
(ఎ) ఇతర రాష్ట్ర రవాణాసంస్థల అండర్ టేకింగ్స్
(బి) ఉద్దేశించిన రూటు లేదా ఇంతకుముందే గుర్తించబడిన రూటులో 8 కి మీ మించని ఓవర్ లాపింగ్ కల రూట్లు మొఫిసిల్ లేదా టవున్ సర్వీసులకు స్టేజి క్యారేజి పర్మిట్లు కలవారు

### స్కీము నెం. 20/73కు అనుబంధం

నిజామాబాద్ నుండి పోతంగల్ వయా బోధన్

| | | (1) గం ని | | (2) గం.ని | | (3) గం ని. |
|---|---|---|---|---|---|---|
| నిజామాబాద్ | డి | 14-30 | — | 06-00 | — | 15-30 |
| బోధన్ | ఎ | 15-35 | — | 07-05 | — | 16-35 |
| | డి | 19-15 | — | 07-15 | 11-30 | 16-40 |
